RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 456 గురువారం 04 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana




## ఫ్లెక్సీల చర్చ

**కవిత చుట్టూనే తెలంగాణ రాజకీయం**

**మరుగున పరిచేసిన రాష్ట్ర అవతరణ దినోత్సవం, కేసీఆర్ కాళేశ్వరం విచారణ**

**తనదైనశైలిలో ముందుకెళ్తున్న ఎమ్మెల్సీ కవిత**

**ఆమె అడుగులు... బీఆర్ఎస్ నేత వ్యూహమా....**

**సొంత పార్టీ నిర్వహించేస్థాయి కవితకు ఉందా...**



> కవిత రాజకీయ అడుగులు ఎటు అన్న చర్చ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, కేసీఆర్ కాళేశ్వరం విచారణకు హాజరు వంటి అంశాలను కూడా మరుగున పరిచేసిందని పరిశీలకులు అంటున్నారు. తెలంగాణలో ఇప్పుడు రాజకీయాలన్నీ కల్వకుంట్ల కవిత చుట్టూనే తిరుగుతున్నాయి. తండ్రికి రాసిన లేఖ లీక్ తరువాత జరిగిన పరిణామాలు ఆమె బీఆర్ఎస్ తో తెగతెంపులు చేసుకోవడం ఖాయమన్న సంకేతాలనే ఇస్తున్నాయి. ఇప్పటికే ఆమె తనదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ.. వాటిలో ఎక్కడా బీఆర్ఎస్ ప్రస్తావన, ప్రమేయం లేకుండా జాగ్రత్త పడుతున్నారు.

హైదరాబాద్, జూన్ 3, ఎవరు ఔనన్నా కాదన్నా.. ఎవరు ఒప్పుకున్నా.. ఒప్పుకోకున్నా.. ప్రస్తుతం తెలంగాణ రాజకీయం మొత్తం కల్వకుంట్ల కవిత చుట్టూ తిరుగుతోంది. బీఆర్ఎస్ అధినేత కుమార్తెగా కాకుండా.. ఆమె పార్టీకి భిన్నంగా సొంత శైలిలో ముందుకు కదులుతున్న తీరు చుట్టూనే ఇప్పుడు తెలంగాణ రాజకీయం పరిభ్రమిస్తోంది. తలలు పండిన రాజకీయ విశ్లేషకులు సైతం.. కవితకు ఇంతటి ప్రాధాన్యత ఎలా వచ్చిందని విస్మయం చెందుతున్నారంటే అతిశయోక్తి లేదు. తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు రాసిన లేఖ లీకైన క్షణం నుంచీ మీడియా మొత్తం కవిత చుట్టూనే తిరుగుతోందనడంలో ఆశ్చర్యంలేదు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సమయంలో కూడా కవితకు అత్యంత ప్రాధాన్యత లభిస్తున్నది. బంజారాహిల్స్ లోని ఆమె నివాసం ఎదుట వెలిసిన ఫ్లెక్సీలు ఇప్పుడు? టాక్ ఆఫ్ ది స్టేట్ గా మారిపోయాయి. అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. యోధుడి కుమార్తెకు భయమన్నదే లేదు అన్న క్యాప్షన్ తో ఉన్న ఫ్లెక్సీ అయితే ఇప్పుడు

మిగతా 2లో

**18 ఏళ్లకు తీరిన**

## బెంగళూరు కల

**18 ఏళ్ల నిరీక్షణకు తెర ...కప్పు కొట్టిన ఆర్సీబి**

**ఐపీఎల్ ఫైనల్‌లో పంజాబ్‌పై ఉత్కంఠ విజయం**

**తుదిపోరులో తడబడ్డ పంజాబ్**

**బావోద్వేగానికి లోనైన కింగ్ విరాట్**





18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఐపీఎల్‌లో తొలి టైటిల్‌ను ముద్దాడింది. మంగళవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా పంజాబ్ కింగ్స్‌తో హోరాహోరిగా జరిగిన ఫైనల్‌లో ఆర్‌సీబీ.. ఆరు పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. బెంగళూరు నిర్దేశించిన 191 పరుగుల ఛేదనలో పంజాబ్.. 184/7 వద్దే ఆగిపోవడంతో మొదటి టైటిల్ నెగ్గాలన్న ఆ జట్టు ఆశలు అడియాసలయ్యాయి.

2

ఎర్రగడ్డ ఆసుపత్రిలో

## దారుణం

**ఫుడ్‌పాయిజన్‌తో 70మందికి అస్వస్థత, ఒకరు మృతి**

**చికిత్స పొందుతూ ఒక రోగి మృతి**

2




24 గంటలు

## అందుబాటులో ఉండాలి

**అర్బన్ రీజియన్ కోసం ప్రత్యేక పాలసీ**

**వాతావరణ శాఖ మేరకు రాష్ట్రంలో చర్యలు**

**వానాకాలంపై సీఎం రేవంత్ సమీక్ష**



ప్రస్తుత సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నగరంలో వర్షాలు, వరదల వంటి పరిస్థితులు తలెత్తినప్పుడు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షించడానికి వీలుగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. వర్షాలు పడినప్పుడు నగరంలో ట్రాఫిక్‌తో పాటు ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీసు, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.

2

ఖాళీ స్థలాలకు...

## ట్యాక్స్

**జీహెచ్ఎంసీ కీలక ఆదేశాలు**

**యజమానులకు పన్ను చెల్లించాలని సూచన.**

**డిప్యూటీ కమిషనర్లదే పన్ను వసూళ్ల బాధ్యత**

**రోజువారీ పురోగతిని పర్యవేక్షించనున్న కిందిస్థాయి అధికారులు**

హైదరాబాద్, జూన్ 3, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మీకు ఓపెన్ ప్లాట్ ఉందా..? అయితే మీకో షాకింగ్ న్యూస్. మీరు ఖాళీ స్థలానికి ట్యాక్స్ కట్టాల్సిందే. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయం కీలక ఆదేశాలు జారీ చేసింది. నగరంలోని ఖాళీ స్థలాల యజమానులకు పన్ను చెల్లించాలని సూచించారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్ల శాఖ నుండిచిపొందిన వివరాల ఆధారంగా.. వేకెంట్ ల్యాండ్ టాక్స్ బకాయిల వివరాలను అన్ని జోన్లు, సర్కిళ్లు, డివిజన్లకు అందించింది. ఈ బకాయిలను వసూలు చేయడానికి జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. కింది స్థాయిలోని బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లకు లక్ష్యం టార్గెట్లను నిర్దేశించి, రోజువారీ పురోగతిని పర్యవేక్షించాలని చెప్పారుఇక జీహెచ్ఎంసీ కమిషనర్ ట్రేడ్ లైసెన్సుల జారీ అధికారాన్ని ఇటీవల సర్కిల్




డిప్యూటీ కమిషనర్లకు బదిలీ చేశారు. గతంలో ఈ అధికారం గ్రేటర్ పరిధిలోని సహాయ వైద్యాధికారులు, పశువైద్యాధికారుల వద్ద ఉండేది. అవకతవకలు, జవాబుదారీతనం లోపం వంటి సమస్యలను నివారించడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. పన్ను వసూళ్ల బాధ్యత కూడా డిప్యూటీ కమిషనర్లదేనని

మిగతా 2లో

కామారెడ్డి జిల్లాలో

## విషాదం

**ఈతకు వెళ్లి ముగ్గురు యువకులు మృతి**

**కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లిదండ్రులు**



కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ బ్యాక్‌వాటర్‌లో ముగ్గురు యువకులు గల్లంతైన ఘటన చివరకు విషాదాంతమైంది. క్రికెట్ ఆడాక సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లి మృతదేహాలుగా బయటికొచ్చారు. వీరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

2

## ట్రంప్ బెదిరింపులకు మోదీ లొంగిపోయారు

**ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు**

**'1971లో అమెరికాను లెక్కచేయని ఇందిరా గాంధీ**

**ట్రంప్ బెదిరింపులతో కాల్పుల విరమణకు అంగీకారం**

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,**



2

ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోదీ లొంగిపోయారని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాలలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కన్వెన్షన్‌లో పాల్గొన్న రాహుల్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

## మిస్ వరల్డ్ పోటీల ఖర్చు రూ.30 కోట్లే

**రూ.200 కోట్లు ఖర్చు అయినట్లు నిరూపించాలి**

**మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ ఆరోపణ వాస్తవం లేదు**

**రాజకీయ లబ్ధికి అసత్యాలను ప్రచారం చేయెద్దు**

**మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్**



2

## ఎర్రగడ్డ ఆసుపత్రిలో దారుణం

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయంలో ఫుడ్‌పాయిజన్ కారణంగా 70 మంది రోగులు అస్వస్థకు గురయ్యారు. మానసిక రోగి కిరణ్? ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిద్దరిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. 68 మంది పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఘటనపై వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆరా తీశారు. ఫుడ్‌పాయిజన్ ఎలా జరిగిందనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. మంగళవారం రాత్రి ఎర్రగడ్డ మానసిక వైద్యశాలను జిల్లా కలెక్టర్? అనుదీప్ పరిశీలించారు.

## ట్రంప్ బెదిరింపులకు మోదీ లొంగిపోయారు

మధ్యప్రదేశ్: ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోదీ లొంగిపోయారని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల?లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కన్వెన్షన్‌లో పాల్గొన్న రాహుల్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు."ఆపరేషన్ సిందూర్ ప్రారంభం కాగానే మోదీకి ట్రంప్ ఫోన్ చేశారు. ఏం చేస్తున్నారని ఫోన్?లో ట్రంప్ అడిగారు. తరువాత 'నరేందర్ సరెండర్' అన్నారు. అంతే మోదీ కాల్పుల విరమణ ప్రకటించారు. ఈ విధంగా ట్రంప్ ఆదేశాలను మోదీ తూచా తప్పకుండా పాటించారు."1971 ఇండో-పాక్ యుద్ధ సమయంలో అమెరికా బెదిరింపులను ఇందిరా గాంధీ లెక్క చేయకుండా, బంగ్లాదేశ్ ఆవిర్భావం జరిగేలా చేశారని రాహుల్ గాంధీ గుర్తుచేశారు. ఈ విధంగా కాంగ్రెస్ అగ్రరాజ్యం అమెరికాకు వ్యతిరేకంగా పోరాడిందని ఆయన అన్నారు.'1971 ఇండో-పాక్ యుద్ధ సమయంలో అమెరికా, భారత్‌ను బెదిరించింది. తరువాత అమెరికా తన ఏడవ నౌకాదళాన్ని, ఆయుధాలను, విమాన వాహక నౌకను పాక్‌కు సాయంగా పంపించింది. అయినా అప్పటి భారత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చలించలేదు. మేము ఏం కావాలంటే అదే చేస్తామని తేల్చి చెప్పింది. చివరికి 1971 యుద్ధం ద్వారా పాక్‌ను రెండుగా చీలేలా చేసింది' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## మరో హైవే విస్తరణకు మోక్షం

జనావాసాలకు దూరంగా.. కొండలు, గుట్టలు, ప్రభుత్వ భూముల గుండా సాధ్యమైనంత తక్కువ భూసేకరణతో ఈ విస్తరణ పనులు చేపట్టాలని ప్రణాళికలు రూపొందించింది. గత ఏడాది అక్టోబరులో శాటిలైట్ సర్వే నిర్వహించింది. అనంతరం నిజామాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవోలు రైతులతో సమావేశమై భూసేకరణ ప్రక్రియను ప్రారంభించారు.జిల్లాలో 30 గ్రామాల్లోని 240 మంది రైతుల నుంచి సుమారు 250 హెక్టార్ల భూమిని సేకరించారు. మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ నుంచి వెల్గటూర్ మండలం స్తంభంపల్లి వరకు భూసేకరణ దాదాపు పూర్తయింది. భూములు కోల్పోతున్న రైతులు, భూముల వివరాలతో పాటు తుది అవార్డుల ప్రకటన చేయాల్సి ఉంది. దీంతో ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో నష్ట పరిహారం జమ కానుంది. గత నెలలో ధర్మపురి మండలంలో కొందరు రైతులు తమ వ్యవసాయ బావులు నమోదు కాలేదని కలెక్టరుకు ఫిర్యాదు చేయగా.. రెవెన్యూ సిబ్బంది సర్వే చేసి వాటిని నమోదు చేశారు. ఈ రహదారి నిర్మాణం పట్టణాలను తాకకుండా బైపాస్‌లతోనే ముందుకు సాగనుంది. ఆర్మూర్ నుంచి మంచిర్యాల వరకు జగిత్యాల మీదుగా నిర్మించే ఈ రహదారికి కేంద్రం రూ.2,529 కోట్లు కేటాయించింది. మొత్తం 125 కి.మీ పొడవునా గ్రీన్ ఫీల్డ్ రోడ్డును నిర్మించనున్నారు. త్వరలోనే తుది అవార్డును ప్రకటించి.. టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ రహదారి పూర్తయితే నిజామాబాద్ నుంచి మంచిర్యాల వరకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది, ఇది ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అంచనా వేస్తున్నారు.

## ఇక ఖాళీ స్థలాలకు ట్యాక్స్

జీహెచ్‌ఎంసీ కేంద్ర కార్యాలయం తాజా ప్రకటనలో స్పష్టం చేసింది.జీహెచ్‌ఎంసీ ఆస్తి పన్ను వసూళ్లలో గణనీయమైన పురోగతి సాధిస్తోంది. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో జీహెచ్‌ఎంసీ రూ. 2,038 కోట్లకు పైగా ఆస్తి పన్నును వసూలు చేసి చరిత్ర సృష్టించింది. ఇది జీహెచ్‌ఎంసీ చరిత్రలోనే అత్యధిక వసూలు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది రూ. 121 కోట్లకు పైగా ఎక్కువ. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీహెచ్‌ఎంసీ రూ. 3,000 కోట్ల ఆస్తి పన్ను వసూలును లక్ష్యంగా పెట్టుకుంది. పౌరులు తమ ఆస్తి పన్నును జీహెచ్‌ఎంసీ వెబ్‌సైట్, మీసేవ కేంద్రాలు, లేదా నిర్దేశిత బ్యాంక్ శాఖల ద్వారా చెల్లించవచ్చు. సకాలంలో పన్ను చెల్లించకపోతే నెలకు 2శాతం వడ్డీ వర్తిస్తుందని జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. పన్ను వడ్డీ భారం తప్పాలంటే బాధ్యతగా ట్యాక్స్ చెల్లించాలని సూచిస్తున్నారు.

## 24 గంటలకు అందుబాటులో ఉండాలి

హైదరాబాద్: వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వర్షాకాలం సన్నద్ధతపై అధికారులతో సీఎం సమీక్ష జరిపారు. మాన్‌సూన్ అత్యవసర బృందాలు 24 గంటలకు అందుబాటులో ఉండేలా చూడాలని సీఎం చెప్పారు. హైదరాబాద్‌లో నీళ్లు నిలిచే 141 ప్రాంతాల్లో నిర్మిస్తున్న వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల పురోగతిని సీఎం తెలుసుకున్నారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమెటిక్ పంపులతో బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి తెలిపారు.వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. వర్షాలు, వరదల ప్రభావాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షించేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సీఎం తెలిపారు. హైదరాబాద్?లో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్‌ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాల సంరక్షణ, రోడ్ల విస్తరణ, అభివృద్ధి కోసం సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్‌ఎండీఏ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లకు తీరిన బెంగళూరు కల

ఐపీఎల్ చరిత్రలో తొలిసారిగా కప్పు కొట్టింది రాయల్ ఛాలెజర్స్ బెంగళూరు. 18 ఏళ్లుగా కలగా ఉన్న టైటిల్‌ను సొంతం చేసుకుంది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్‌లో 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. 191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. శశాంక్ సింగ్ (61లిబీ 30 బంతుల్లో) ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకుండా పోయింది. మిగతా పంజాబ్ బ్యాటర్లలో జోష్ ఇంగ్లిస్ (39బీ 23 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు) రాణించగా, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (26), ప్రియాంశ్ ఆర్య (24), నేహాల్ వధేరా (15) పరుగులు చేశారు. ఇక ఆర్సీబీ బౌలర్లలో కృనాల్ పాండ్య 2, భువనేశ్వర్ కుమార్ 2, హేజిల్‌వుడ్, రొమారియో షెఫర్డ్, యశ్ దయాల్ ఒక్కో వికెట్ తీశారు. మరోవైపు ఒక్కసారి కప్పు కొట్టని పంజాబ్?కు మరోసారి నిరాశే ఎదురైంది.మరోవైపు మ్యాచ్ అనంతరం మోకాళ్లపై కూర్చుండిపోయారు విరాట్ కోహ్లీ. ఆనందంతో కోహ్లీ కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఆ తర్వాత తన భార్య అనుష్క శర్మను హగ్ చేసుకుని సంబరాలు చేసుకున్నాడు. అనంతరం మాట్లాడుతూ ఈ విజయం జట్టుతోపాటు అభిమానులకు ప్రత్యేకమన్నాడు కోహ్లీ. కుర్రాడిగా, కీలకదశలో, అనుభవజ్ఞుడిగా జట్టుతోపాటు నడిచానని, ప్రతి సీజన్‌లో గెలుపు కోసం ప్రయత్నించామన్నాడు కోహ్లీ.


అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ (43) పరుగులతో రాణించగా, ఫిల్ సాల్ట్ (16), మయాంక్ (24), రజత్ పాటిదార్ (26), లివింగ్‌స్టన్ (25), షెఫర్డ్ (17), జితేశ్ శర్మ (24బీ 10 బంతుల్లో 2ఐ4, 2ఐ6) మెరుపులు మెరిపించారు. ఇక పంజాబ్ బౌలరల్లో జెమీసన్, అర్ష్‌దీప్ చెరో 3 వికెట్లు తీయగా అజ్మతుల్లా, యుజ్వేంద్ర చాహల్, విజయ్‌కుమార్ తలో వికెట్ పడగొట్టారు.

## కామారెడ్డి జిల్లాలో విషాదం

కామారెడ్డి: కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ బ్యాక్‌వాటర్‌లో ముగ్గురు యువకులు గల్లంతైన ఘటన చివరకు విషాదాంతమైంది. క్రికెట్ ఆడాక సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లి మృతదేహాలుగా బయటికొచ్చారు. వీరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ముగ్గురూ నవయవ్వన యువకులు కావడం, ఎదిగొచ్చిన బిడ్డలు విగతజీవులుగా మారడం చూసి కన్నవారు కన్నీరుమున్నీరవుతున్నారు. ఎంతో భవిష్యత్తున్న యువకులు మృతి చెందడంతో వారి గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా ఈత కొట్టేందుకు నిజాంసాగర్ బ్యాక్‌వాటర్‌లోకి దిగి ముగ్గురు యువకులు విగతజీవులుగా మారారు. సోమవారం సాయంత్రం సోమార్‌పేటకు చెందిన హర్షవర్ధన్, ఎల్లారెడ్డి వాసి మధుకర్, తిమ్మారెడ్డికి చెందిన నవీన్ కొంతమంది యువకులతో కలిసి బ్యాక్‌వాటర్ సమీపంలో రెండు గంటల పాటు క్రికెట్ ఆడారు. అనంతరం వారి గ్రామాలకు వెళ్తున్న క్రమంలో పిప్రియాల్ వద్ద ఈత కొట్టేందుకు బ్యాక్‌వాటర్‌లోకి దిగారు. మిగతా యువకులు ఈ ముగ్గురిని చూస్తూ గట్టుపై ఉన్నారు. కొద్దిసేపటికి మరింత లోపలికి వెళ్లిన యువకులు నీటిలో మునిగి గల్లంతయ్యారు. వారిని గమనించిన స్నేహితులు గ్రామస్థులు, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.రాత్రి గాలింపు చర్యలకు ఆటంకం ఏర్పడగా మంగళవారం తెల్లవా రుజాము నుంచి సహాయక చర్యలు ముమ్మరం చేశారు. గాలింపు చర్యల్లో ఉదయం మధుకర్ మృతదేహం లభ్యంకాగా మధ్యాహ్నం మరో ఇద్దరి మృతదేహాలను గజ ఈతగాళ్లు వెలికితీశారు. లభ్యమైన మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కన్నబిడ్డలు విగతజీవులుగా మారడం చూసి తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. వారి గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మిస్ వరల్డ్ పోటీల ఖర్చు రూ.30 కోట్లే

హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ పోటీల నిర్వహణకు సుమారు రూ.30 కోట్ల ఖర్చు అయిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. దీనిలో స్పాన్సర్ల ద్వారానే రూ.21 కోట్లు వచ్చాయని, రాష్ట్ర ప్రభుత్వానికి అయిన ఖర్చు రూ.9 కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. మరో 10 నుంచి 11 కోట్ల నిధులు మిగిలిన స్పాన్సర్ల నుంచి రావాల్సి ఉందని, ఇందుకు ఒప్పందాలు ఉన్నాయని అన్నారు. ఆ మొత్తం కూడా వస్తే రాష్ట్ర ప్రభుత్వాకి సున్నా ఖర్చు అవుతుందని చెప్పారు. ప్రభుత్వానికి పైసా ఖర్చు లేకుండా ప్రపంచం మొత్తాన్ని హైదరాబాద్ వచ్చేలా చేశామని వివరించారు. మిస్ వరల్డ్ పోటీల ద్వారా తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పామని అన్నారు. డా.బీఆర్.అంబేడ్కర్ సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మంత్రి జూపల్లి మంగళవారం మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ పర్యాటక ప్రమోషన్,సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింభించడమే లక్ష్యంగా నిర్వహించిన మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతం అయ్యాయని చెప్పారు.ఈ ఈవెంట్‌ను అపూర్వ విజయంగా నిలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మంత్రి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటకం, హస్తకళలు, చేనేత ఉత్పత్తులకు మంచి ప్రమోషన్ వచ్చిందని, మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను ప్రపంచానికి పరిచయం చేశామని చెప్పారు. ఆ వేడుకల నిర్వహణ, ఆతిథ్యం పట్ల కంటెస్టెంట్లు, మిస్ వరల్డ్ సంస్థ ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు సైతం ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ పోటీల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు అభినందించాల్సి పోయి విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ పోటీలపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని, గొప్పగా కార్యక్రమం నిర్వహిస్తే పలుచన చేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్షాల విమర్శలు చూసి నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదన్నారు.మిస్ వరల్ పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు ఎక్కడ అయ్యాయో చెప్పాలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుకు సవాల్ విసిరారు. తెలంగాణ భవన్ కు రావాలా? అబిడ్స్ చౌరస్తాకు రావాలా? రూ.200 కోట్లు ఖర్చు అయినట్లు నిరూపించకుంటే ముక్కు నేలకు రాయాలని మంత్రి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో టూరిజం ప్రమోషన్లకే రూ.115 కోట్లకు పైగా ఖర్చు చేశారని తెలిపారు. ఇంత పెద్ద ఈవెంట్ ను తక్కు ఖర్చుతో ఘనంగా నిర్వహించామని



పేర్కొన్నారు. సొంత పత్రికలు, మీడియా, సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేశారని, అందగత్తెల కాళ్లు కడిగారని విష ప్రచారం చేశారని మండిపడ్డారు. ఐఏఎస్ అధికారులతో కాళ్లు మొక్కించుకున్నఘనత కేసీఆర్‌దేనని అన్నారు. కంటెస్టెంట్లకు 30 తులాల బంగారం ఇచ్చారనేది పచ్చి అబద్ధం' అని ఖండించారు. 30 తులాలు కాదు, మూడు గ్రాములు కూడా ఇవ్వలేదని తెలిపారు. చౌమహల్లా ప్యాలెస్ విందులో ఒక్కో ప్లేట్ భోజనానికి లక్ష రూపాయాలు ఖర్చు చేశారనేదీ అవాస్తమని, ఒక్కో ప్లేట్ కు అయిన ఖర్చు రూ.8,200 మాత్రమేనని స్పష్టం చేశారు.తనపట్ల తప్పుగా ప్రవర్తించారని మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలను మంత్రి జూపల్లి ఖండించారు. ఆమె ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొన్నారు. దీనిపై కొందరు బీఆర్ఎస్ నాయకులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, అవన్ని అభూతక కల్పనలేనని తోసిపుచ్చారు. మిస్ వరల్ విన్నర్‌గా గెలిచిన థాయిలాండ్ సుందరి ఓపల్ సుచాతకు తెలంగాణ ఆథిత్యం, ఇక్కడి పర్యాటక ప్రాంతాలు నచ్చాయని చెప్పారని మంత్రి తెలిపారు. తన జీవితంలో హైదరాబాద్‌ను మరువనని, అవకాశం వస్తే మళ్లీ ఇక్కడికి వస్తానని ఓపల్ సుచాత చెప్పారన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మిస్ వరల్డ్ పోటీలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతంగా నిర్వహించడాన్ని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని మండిపడ్డారు. కాళేశ్వరం నోటీసులు, కెసిఆర్ కుటుంబంలో కలహాలు, ఇతరత్రా అంశాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు ఇటువంటి అనవసర విషయాలను లేవనెత్తుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఫ్లెక్సీలపైనే చర్చ

సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆ ఫ్లెక్సీ చుట్టూ గులాబి జెండాలు ఉన్నప్పటికీ వాటిలో ఎక్కడా బీఆర్ఎస్ ప్రస్తావనే లేదు. ఇక ఆ ఫ్లెక్సీలలో కవిత తెలంగాణ బొగ్గుగని కార్మికుల కమిటీ కండువా ధరించి ఉన్న ఫొటో ఉంది. ఇప్పుడీ ఫ్లెక్సీల చుట్టూనే చర్చ నడుస్తోంది. కవిత రాజకీయ అడుగులు ఎటు అన్న చర్చ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, కేసీఆర్ కాళేశ్వరం విచారణకు హాజరు వంటి అంశాలను కూడా మరుగున పరిచేసిందని పరిశీలకులు అంటున్నారు. తెలంగాణలో ఇప్పుడు రాజకీయాలన్నీ కల్వకుంట్ల కవిత చుట్టూనే తిరుగుతున్నాయి. తండ్రికి రాసిన లేఖ లీక్ తరువాత జరిగిన పరిణామాలు ఆమె బీఆర్ఎస్ తో తెగతెంపులు చేసుకోవడం ఖాయమన్న సంకేతాలనే ఇస్తున్నాయి. ఇప్పటికే ఆమె తనదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ.. వాటిలో ఎక్కడా బీఆర్ఎస్ ప్రస్తావన, ప్రమేయం లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇప్పటికే ఆమె ఆమె తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంగా వెలసిన ఫ్లెక్సీలు, పోస్టర్లలో ఎక్కడా బీఆర్ఎస్ పేరు కానీ, బీఆర్ఎస్ జెండా కానీ లేదు. అయితే కేసీఆర్, జయశంకర్ ఫొటోలు మాత్రం ప్రముఖంగా ఉన్నాయి. ఇప్పుడు ఆమె తాజాగా ప్రారంభించిన జాగృతి కార్యాలయమే ఒక వేళ ఆమె రాజకీయ పార్టీ ప్రారంభిస్తే.. ఆ పార్టీ కార్యాలయంగా మారినా ఆశ్చర్యం లేదంటున్నారు. ఈ నేపథ్యంలో నేడో, రేపో కవిత కొత్త పార్టీ ప్రకటన ఉంటుందన్న అభిప్రాయం కూడా రాజకీయ వర్గాలలో వ్యక్తం అవుతోంది. అయితే ఇక్కడే ఒక సందేహాన్ని కూడా పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. కవిత బీఆర్ఎస్ కు దూరంగా వేస్తున్న రాజకీయ అడుగుల వెనుక ఆమె తండ్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యూహం ఉందా అన్నదే అ సందేహం. మామూలుగా అయితే కవిత తీరు తండ్రి కేసీఆర్, సోదరుడు కేటీఆర్ కు స్పష్టమైన హెచ్చరికగానే భావించాల్సి ఉంటుంది. ఆమె బాహాటంగానే తన సోదరుడు కేటీఆర్ కు పార్టీ పగ్గాలు అప్పగించడాన్ని వ్యతిరేకించారు. అదే సమయంలో కేసీఆర్ ను దేవుడిగా అభివర్ణించారు. ఇప్పుడు కవిత తన సొంత పార్టీని ప్రకటిస్తే ఏం జరుగుతుంది? తమిళనాడులో డీఎంకే, ఏఐఏడిఎంకేలా బీఆర్ఎస్ రెండుగా నిట్టనిలువుగా చీలిపోతుందా? బీఆర్ఎస్ నుంచి పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలను కవిత తన వైపునకు తిప్పుకోగలరా? అంటే ఆమెకు అంత సీన్ లేదన్న సమాధానమే అన్ని వర్గాల నుంచీ వస్తోంది. అయితే తమిళనాడులో డీఎంకే అన్నాడీఎంకేలు ఆ రాష్ట్రంలో జాతీయ పార్టీలకు అవకాశం, చోటు లేకుండా చేశాయి. ఇప్పుడు కవిత వేరుకుంపటి కూడా అలాంటి వాతావరణం సృష్టించడానికేనా అని పరిశీలకులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ అదే కారణమై ఉంటే మాత్రం కవిత అడుగుల వెనుక ఉన్నది కేసీఆర్ వ్యూహమేనని అంటున్నారు. ఎందుకంటే రాజకీయంగా సొంతంగా పార్టీని ఏర్పాటు చేసి దానిని నిర్వహించేంత స్థాయి కవితకు లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే కవిత సొంత పార్టీ యోచన, ప్రయత్నాల వెనుక ఉన్నది కేసీఆర్ వ్యూహమేనని అంటున్నారు.

# వర్షకాలం పంటలపై రైతులకు అవగాహన..



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ :కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలోని చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డి పల్లె గ్రామంలో వానకాలం పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త డాక్టర్ భార్గవి, డాక్టర్ పుష్పాంజలి, పాల్గొని మాట్లాడుతూ... ఎరువుల వాడకం తగ్గించాలని, సేంద్రీయ పద్ధతిలోనే పంటలు పండించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సిద్దిపేట జిల్లా నోడల్ ఆఫీసర్ సంపత్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి, బట్టు మోహన్ రెడ్డి, కోట వెంకటస్వామి, మేడబోయిన కుమార్, చింతల కొండయ్య, రమ్య, రేణుక,భూలక్ష్మి, లింగంపల్లి దేవదానం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం




మనప్రజాప్రతినిధి//దూల్మిట్ట :ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం చేపట్టిన, సంక్షేమ పథకాలలో ముఖ్యమైన భూభారతి చట్టాన్ని, రైతుల సౌకర్యార్థం తీసుకువచ్చిన నేపథ్యంలో ధరణి పేరుతో దగా పడ్డ రైతు కు వెన్నుగా నిలిచేందుకు తోడ్పాటును, అందించే భూభారతి చట్టం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు దూల్మిట్ట మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను తెలుపుతూ, దరఖాస్తు చేసుకోవడం జరిగింది. రైతాంగ సమస్యలకు భూభారతి చట్టం పరిష్కారం చూపుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అలాగే ధరణి వల్ల బాధపడిన అందరూ తమ సమస్యలను తొలగించుకోవచ్చని దూల్మిట్ట కాంగ్రెస్ పార్టీ నాయకుడు గద్దల మహేందర్ అన్నారు అన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు ప్రొసిడింగ్ కాపీని పంపిణీ

**-ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ప్రొజెటింగ్ కాఫీ అందజేత**

**-రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే భువనగిరి ఎంపీ చామల**



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్లో ఎంపీ చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున్, పంచాయతీ సెక్రెటరీ అనిల్ రాజు, బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రే నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బక్కి వెంకటయ్య



మనప్రజాప్రతినిధి//అక్కర్ పేట్ భూంపల్లి,:మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట జిల్లా శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు కు జన్మదిన సందర్భంగా వారిని హైదరాబాద్ లోని వారి స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి,పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

# దళితరత్న అవార్డు గ్రహీత మసపాక రమేష్ మాదిగ



మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల, జనగామ :-టిడిబిఎస్ వ్యవస్థాపద్యక్షులు గజ్జెలి మల్లికార్జున్ మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ డా,, పిడమర్తి రవి, టి డి బి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జెలి మల్లిఖార్జున్, చేతుల మీదుగా దళిత రత్న అవార్డు తీసుకున్న,మల్కాజ్గిరి నియోజకవర్గం ఇన్చార్జ్, సిద్దిపేట జిల్లా, కొండపోచమ్మ గ్రామ, వాస్తవ్యుడు,మసపాక రమేష్ మాదిగ, ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మారుమూల చిన్న గ్రామం నుండి వచ్చిన నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేసిన కమిటీకి ధన్యవాదాలు అలాగే నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉన్నదని దళిత జాతి అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు

# ప్రతిపక్షాలపై ఘూటైన విమర్శలు ఎమ్మెల్యే



**-కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నం**

**-మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 04 జూన్ :ఇల్లంతకుంట మండలం లోని శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి ఫంక్షన్ హాల్ జంగంరెడ్డి పల్లెలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల లబ్ధిదారుల కార్యక్రమం లో మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల విషయంలో ప్రతిపక్షాలు ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేశాయని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిస్థాయిలో అమలు చేస్తామని, అందులో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశాము. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాల అమలను కొనసాగించి తీరుతామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మాణపు పనులు చేపట్టి ఇళ్ల ను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందించాలనిఅధికారులకు సూచించారు.సొంతింటి సాకారం చేసే మహత్తర కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇది మరువలేనిగొప్ప దినమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మాజీ ఎంపీపీలు ఊట్కూరి రమణారెడ్డి,గుడిసె ఐలయ్య యాదవ్, మాజీ ప్యాక్స్ చైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ ని అభినందించిన సిపి అనురాధ ఐపిఎస్




**-చేర్యాల సిఐ.ఎల్ శ్రీను,ను అభినందించిన సిపి అనురాధ ఐపిఎస్**

మనప్రజాప్రతినిధి//దినపత్రిక,చేర్యాల,జనగామ:తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవా, సేవా పథకాలు పొందిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,ఐపీఎస్. సేవా పథకాలు పొందిన అధికారులు.ఎల్ శ్రీను, చేర్యాల,సర్కిల్ ఇన్స్పెక్టర్.ఏబి దుర్గ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్,వి రఘు, ఏ ఎస్ ఐ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సిద్దిపేట.మహమ్మద్ మిస్బావుద్దిన్, హెడ్ కానిస్టేబుల్, సి సి ఆర్.బి సిద్దిపేట కమిషనరేట్. ఈ నలుగురు అధికారులను అభినందించారు.

## ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్తాం




మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి: –తాసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్తామని అక్బర్ పేట్ భూంపల్లి తాసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చిట్టాపూర్ మరియు ఖాజీపూర్ లో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా తాను మాట్లాడుతూ ఇంతకు ముందు ఉన్న ధరణికి, బదులు, ఈ ప్రభుత్వం,భూ భారతి,చట్టం తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ సమస్యను ఈ రెవిన్యూ సదస్సు ద్వారా దరఖాస్తు చేసుకుంటే, వివిధ స్థాయిలలో ఆ సమస్యలు తప్పకుండా పరిష్కారం అవుతాయని, ప్రజలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరంలేదన్నారు.ఈరోజ నిర్వహించిన సదస్సులో ఖాజీపూర్ లొ సుమారు (151)మరియు చిట్టాపూర్ లొ (51)ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు, ఈ కార్యక్రమం లో తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డి, రి వెంకటనర్సయ్య. సీనియర్ అసిస్టెంట్ సంతోష్ సురేష్ మరియు రెవిన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## కార్మిక నేతకు రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అండ!



మన ప్రజా ప్రతినిధి న్యూస్ సత్తుపల్లి జూన్ 03 :వేంసూరు,జూన్03,మన ప్రజాప్రతినిధి న్యూస్:– సీఐటీయూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు మల్లూరు చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి ఎడమ కాలుకు ఫ్యాక్చర్ అవగా మే 19 న వైద్యులు సర్జరీ చేశారు.అనంతరం చెకప్ కోసం ఖమ్మం నగరంలోని శివ ఆర్థోపెడిక్ ఆసుపత్రికి మంగళవారం వెళ్లగా ఆసుపత్రిలో వెంకటేశ్వరీ ను సీఐటీయూ అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముదా%శీ% శ్రీనివాసరావు,జిల్లా అధ్యక్షులు దోనోజు లక్ష్మయ్య,సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు లు కలసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ధైర్యం తో వుంటే ఎంతటి సమస్యనైనా ఎదుర్కోవచ్చని మనోధైర్యాన్ని కల్పించారు.అనంతరం ఖర్చుల కోసం కొంత ఆర్థిక సాయం,కొన్ని మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వేంసూరు మండల కమిటి సభ్యులు,ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి డంకర శ్రీను,శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## భార్యాభర్తలు ఆత్మహత్య



( జూన్ 3 ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక):మృతుడికి బేగరి రమేష్ 13 సంవత్సరాల క్రితం బిలాల్పూర్ గ్రామానికి చెందిన బేగరి అనిత తో వివాహమైనది, వీరికి ముగ్గురు సంతానం కలరు. మృతుడు అగు బేగారి రమేష్ తన భార్యపై అనుమానంతో గత మూడు నెలల నుండి గొడవలు జరుగుతున్నాయి, ఇట్టి విషయంలొనే తేదీ.02.06.2025 నాడు అర్ధరాత్రి సమయంలో భార్యాభర్తలు ఇద్దరు తనకు తానుగా తన ఇంట్లోనే ఐరన్ రాడు కు మృతురాలు అగు బేగారీ అనిత చున్నీ తో, మృతుడు బేగరి రమేష్ ఐరన్ రాడు కు తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు అని గుడుపల్లి నర్సింలు ఫిర్యాదు మేరకు ఎస్సై ఎం. రాజేష్ నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తునైనది. ఇట్టి నేర స్థలానికి సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, కొండాపూర్ సిఐ వెంకటేష్, క్లూస్ టీం సంగారెడ్డి చిట్టిబాబు మరియు సిబ్బంది సందర్శించారు.

## నిరుపేదలకు నిత్యవసర సరుకులు దుస్తుల పంపిణీ

నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ): లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జానల్ దీన్నా గ్రామ వాసి లయన్స్ క్లబ్ సభ్యులైన తక్కెళ్ళ నాగార్జున సహకారంతో ఈరోజు జానలదిన్నె గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు సంబంధించిన ఆవుల ప్రమీల మరియు ఆవుల ఎల్లమ్మ లకు కడు బీద పరిస్థితులు ఉన్న వారి కుటుంబానికి నెలకు సరిపడు బియ్యము నిత్యవసర సరుకులు మొత్తం విలువ 3500 రూపాయలతో సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి బట్టు మధులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ నిరుపేదలకు అందుబాటులో ఉంటూ ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం గర్వకారణమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ చాలా ప్రభాకర్ రెడ్డి క్లబ్ సెక్రటరీ గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి తక్కెళ్ళ నాగార్జున రాపోల్ నవీన్ గ్రామ మహిళలు పాల్గొన్నారు



## దుద్దెడలో హరీష్ రావుజన్మదినవేడుకలు ఘనంగా



-ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు పుట్టినరోజు వేడుకలు

-దుద్దెడ శంభు దేవాలయంలో ప్రత్యేకపూజలు

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఆర్.బి.ఎస్ కన్వీనర్ రాగుల దుర్గయ్య, జాగృతి నాయకులు అనంతుల ప్రశాంత్, మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య,దుద్దెడ శంభు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి హరీష్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. దుద్దెడ శంభు దేవుని ఆశీర్వాదంతో హరీష్ రావు నిండు నూరేళ్లు బాగుండాలని పేద ప్రజల పెన్నిధి అయిన హరీష్ రావు ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అయ్యేవిధంగా చూడాలని ఆ శంభో దేవుని ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దుద్దెడ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిలుముల రామ్మోహన్, నాయకులు పెద్ద అంకుల్ శ్రీనివాస్ గౌడ్, దోమల ఎల్లం, గురుజాడ బాలాజీ, గోనె శ్రీనివాస్, అంబటి బాలచందర్ గౌడ్,ఆంజనేయులు తో పాటు వివిధ గ్రామాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు అడ్డంకులు కలిగించొద్దు

### అఖిలపక్ష నాయకుల ఏకాభిప్రాయం

నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయనున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు సంఘసంస్కర్తలైన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు సంబంధిత అధికారులు ఎవరూ అడ్డంకులు కల్పించొద్దని పట్టణంలోని అఖిలపక్ష నాయకులు అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రధాన కూడలి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి పక్కన తాత్కాలికంగా అంబేద్కర్ జ్యోతిరావు పూలే దంపతుల ఫ్లెక్సీలను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ..... రోడ్డు వెడల్పులో భాగంగా రాగి చెట్టుకింద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం జరిగిందని అప్పటి పాలకులు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రధాన కూడలిలో పునర్ నిర్మిస్తామని మాట ఇచ్చి,,,తప్పినందున ఈ రోజున అఖిలపక్ష ఆధ్వర్యంలో అంబేద్కర్ జ్యోతిరావు పూలే విగ్రహ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశామని కానీ విద్యుత్ శాఖ వారు అడ్డు వస్తున్నందున సంబంధిత మున్సిపాలిటీ వారు తాసిల్దారు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉన్నదని వారు కోరారు శంకుస్థాపన కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ బిజెపి పట్టణ అధ్యక్షుడు



కొణతం నాగిరెడ్డి సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకల రాజు శ్రీను ఎంఆర్పిఎస్సి జిల్లా ఉపాధ్యక్షుడు యడవల్లి చంద్రయ్య డాల్ఫిన్ శ్రీనివాస్ తక్కెళ్ళ నాగార్జున శంకర్ రెడ్డి నీలా రామ్మూర్తి టి యు సి ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ జిల్లా నాయకులు వాస కరుణాకర్ కాలం నాగయ్య కొమర్రాజు వెంకట్ పరికే భరత్ పాల్గొన్నారు

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బక్కి వెంకటయ్య

సిద్దిపేట జిల్లా//మనప్రజాప్రతినిధి: డా.బిఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో రాష్ట్ర–ఐ.టి శాఖ మత్యులు గౌరవ.శ్రీ.దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని కలిసి ఎస్సి,ఎస్టీ ఇండస్ట్రియల్ పాలసీ ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ మంజూరు చేయించగలరని మర్యాదపూర్వకంగా కోరిన రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అనంతరం మంత్రివర్యులు శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు



## సంగారెడ్డి జిల్లా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి నియోజకవర్గం:జన నాయకుడు ప్రజాసేవకుడు నిరంతనం ప్రజల శ్రామికుడు మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే సిద్దిపేట గౌరవనీయులు తన్నీరు హరీష్ రావ ఈరోజు సంగారెడ్డిలో పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలోని పట్నం మాణికం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు అన్నదానం మరియు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది శ్రీ పట్నం మాణిక్యం జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రాబోవు రోజుల్లో హరీష్ అన్న బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నంతమైన స్థాయికి ఎదిగి ప్రత్యేక పాత్ర పోషించాలని మేమందరం ఆశిస్తున్నాము అలాగే ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవను కొనసాగించాలని అన్నారు పట్నం రవితేజ టిఆర్ఎస్ యువ నాయకులు తో పాటు పిఎంకె యువసేన నాయకులు టిఆర్ఎస్ నాయకులు స్థానికులు పాల్గొని విజయవంతం చేశారు



# పెట్టుబడిదారులకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావునర్మెటలో ఘనంగా సిపిఐ జనగాం జిల్లా నాలుగవ మహాసభలు ప్రారంభంద పెట్టబడి దారులకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం జనగాం జిల్లా సిపిఐ నాలుగవ మహాసభలు నర్మెట్టలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథగా పాల్గొని మాట్లాడారు. దేశంలో కార్పొరేట్, పెట్టుబడి దారులకు మోడీ ప్రభుత్వం ప్రజల సంపదను ధారాదత్తం చేస్తూ ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు. రానున్న రోజులలో పెట్టబడి దారులకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయంగా నిలుస్తారని చెప్పారు.రైతుల పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు ఎందుకు కల్పించబడలేదని ప్రశ్నించారు.ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్ ఘడ్ లో విప్లవ కారులను ఎన్ కౌంటర్ ల పేరుతో హననం చేయడాన్ని ఆపి శాంతి చర్చలు చేయాలని హితువు పలికారు. దశాబ్దాలుగా ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటాలను సిపిఐ నిర్వహించిందని చెప్పారు.బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, చొప్పరి సోమయ్య, కావటి యాదగిరి, జువారి రమేష్,సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, పాతూరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవిన్యూ సదస్సులకు హాజరైన వజ్రేష్ యాదవ్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో ఆఫీస్ మరియు ఎదులబాద్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన భూ భారతి రెవిన్యూ సదస్సులకు ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేండ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి గార్లతో కలిసి హాజరైనారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ భూపరమైన సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం చేస్తాం,భూమి అంటే ఆత్మగౌరవం ఆభూమి సమస్యల్లో ఉంటే పంచాయతీల్లో ఉంటే ఇబ్బందులు ఉంటాయి. గ్రామాల్లో ప్రధాన సమస్య ధరణి లో మా పేరు తప్పుగా పడింది ఆ సమస్య పరిష్కారం చేయాలని మాకు వినతులు వస్తుండేవి.రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు గా ఉన్నప్పుడు ధరణి స్థానంలో భూ భారతి తీసుకొస్తామని హామీ ఇచ్చాం.ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి తెచ్చారు.మనకి ఆదార్ కార్డు ఉంది,ఇప్పుడు భూ యజమానికి భూధార్ కార్డు వస్తుంది.భూనక్ష భూహక్కులు మీకు కల్పిస్తున్నాం.భూమిపై అందరికీ అవగాహన కలగాలి..భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తున్నాం. రెవెన్యూ పరమైన సమస్యలు రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకోవచ్చి పరిష్కారం చేసుకొని రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా పేరు తెచ్చుకుందాం అని ప్రజలకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్,మాజీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం



మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా తేదీ ,03,జూన్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో , ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం" అనే కార్యక్రమాన్ని జూన్ 2 వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించడం జరిగింది. దీనిలో భాగంగా ఈరోజు సిరిసిల్ల మండలంలోని చంద్రంపేట రైతు వేదికలో ఒక్కొక్క రెవెన్యూ గ్రామానికి ముగ్గురు చొప్పున రైతులకు నాణ్యమైన వరి విత్తనాలను జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం గారు మరియు బాబు జగజ్జీవన్ రామ్ అగ్రికల్చర్ కాలేజీ అసోసియేట్ డీన్ సునీత గారు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సందీప్, వ్యవసాయ విస్తరణాధికారులు లతశ్రీ, రాజ్ కుమార్, మండలంలోని రైతులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్థాం



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జూన్ 03: –తాసిల్దార్ శ్రీకాంత్ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్తామని చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చందాయిపెట్ లో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా తాను మాట్లాడుతూ ఇంతకు ముందు ఉన్న ధరణికి, బదులు, ఈ ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ సమస్య ను ఈ రెవిన్యూ సదస్సు ద్వారా దరఖాస్తు చేసుకుంటే వివిధ స్థాయిలలో ఆ సమస్యలు తప్పకుండా పరిష్కారం అవుతాయని, ప్రజలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరంలేదన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ స్వప్న, రెవిన్యూ సిబ్బంది, ఏ ఈ ఓ శోభరాణి , తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల అవగాహన సదస్సు



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జూన్ 03 : సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సూచించారు,మంగళవారం చేగుంట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లతో, సమావేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామాల్లో జ్వరం, సర్వే నిర్వహించాలని సూచించారు గ్రామాల్లో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు పిల్లలకు, గర్భవతులకు, అవసరమైన టీకాలను, ఇప్పించాలన్నారు,ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బంది మండలంలోని వివిధ గ్రామాల ఆశా వర్కర్లు, పాల్గొన్నారు

# శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మనప్రజాప్రతినిధి//తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా: ఘనంగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలుశు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని డీఆర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని రౌండ్ బిల్డింగ్ వద్ద మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ డిఆర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి గారు, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 11 నెలలుగా చీకటిలో ఆదివారాహి దేవాలయం



తిరుపతి రూరల్ జూన్ 03:ఆదివారాహి దేవస్థానానికి కరెంటు మీటర్ ఏర్పాటు చేయకపోవడంపై అయ నగరమైన ఆలయానికి కరెంట్ సరఫరాలో ఆలస్యం అనేది ప్రజా భక్తిని నిర్లక్ష్యం చేయడమే. 11 నెలలుగా ఆలయం కరెంట్ లేకుండా ఉండడం ఎంతో బాధాకరం.ఇది నైతికంగా మాత్రమే కాకుండా చట్టపరంగా కూడా తప్పు. కనెక్షన్ అడిగిన 30 రోజులలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరం.విద్యుత్ శాఖ అధికారులు తమ విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. ఇది కేవలం ఆలయానికే కాదు, అక్కడికి వచ్చే భక్తులకూ అపరిశుభ్రత, అసౌకర్యాన్ని కలిగిస్తోంది. ఇది మతపరమైన విశ్వాసాలపై చెక్కుచెదరని దెబ్బ. దేవాలయాల ప్రాధాన్యతను గుర్తించి తక్షణమే స్పందించాలి.ప్రతిష్టాత్మకమైన దేవస్థానం అయిన ఆదివారాహి ఆలయానికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం తగదు. ఇది ప్రభుత్వ పర్యటన ప్రణాళికలకు కూడా వ్యతిరేకం.కరెంటు లేకపోవడం వల్ల సీసీ కెమెరాలు, భద్రతా వ్యవస్థలు పనిచేయకపోవడం వల్ల భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతున్నాయి.ఈ ఆలయానికి సంబంధించి కరెంట్ మీటర్ నిబంధనల ప్రకారం ఎలా అప్లై చేశారో, ఏ కారణంగా ఆమోదించలేదో బయట పెట్టాలని డిమాండ్.ఈ నిర్లక్ష్యం వెనుక ఉన్న బాధ్యత వహించాల్సిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.విధివిధాలుగా ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడం ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల నమ్మకాన్ని కోల్పోవడానికి దారి తీస్తోంది.విద్యుత్ శాఖపై ప్రజాసంఘాలు, భక్త సంఘాలు, మీడియా ద్వారా ఒత్తిడి తీసుకొచ్చి తక్షణమే మీటర్ ఏర్పాటు చేయించాలి. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం అని హిందూ సంఘాలు నేతలు హెచ్చరిస్తున్నారు

# కొమురవెల్లి దేవస్థానం స్థలం కబ్జాకు యత్నం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం : కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం చెందిన స్థలంలో స్థానిక బుడగ జంగాల వారు రాత్రికి రాత్రి శాబాదిబండలతో చిన్నచిన్న గుళ్ళు కట్టినారని తెలిసి అట్టి వాటిని కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ ఆదేశాల మేరకు కొమరవెల్లి ఎస్సై రాజు గౌడ్, వారి సిబ్బంది సహకారంతో ఆలయ సిబ్బంది, ఏఈఓ శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, ప్లంబర్ విజయ్ కుమార్,కలిసి వెళ్లి అట్టి వాటిని జెసిబి సహాయంతో తొలగించడం జరిగినది.

# భూ భారత్ రెవెన్యూ సదస్సులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా :–జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వము భూ భారతి చట్టాన్ని రూపకల్పన చేసింది. భూ– భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విజయేందర్ రెడ్డి. భూ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులందరు తమ తమ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో ఆర్జీలను రెవెన్యూ అధికారులకు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి. రైతులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా నేటి నుండి నిర్వహించే రెవెన్యూ సదస్సులలో భాగంగా మంగళవారం ఘట్‌కేసర్ మండలంలోని ఎదులాబాద్, మార్జాతిగూడ, శామీర్‌పేట్ మండలంలోని పోతాయిపల్లి గ్రామాలలోని వార్డ్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని అక్కడి తహాశీల్దార్ ను, రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్ధేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూమెంట్లను జతచేయాలని తెలియజేయాలన్నారు. ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవతీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.రైతుల సమస్యలను పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెను వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించి, వారి ఆత్‌విశ్వాసం పెంపొందించాలన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలన్నారు.ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్, శామీర్‌పేట్ తహాశీల్దార్లు రజిని, యాదగిరి రెడ్డి, డిప్యూటి తహాశీల్దార్ భాస్కర్, ఆర్ ఐ లు కావ్య, సాయిరామ్, సిబ్బంది ఆధిత్య, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా లో

## మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా

**-తన్నీరు హరీష్ రావు పైన తమ ప్రేమను చాటుకున్న 37వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు..**

**-సిద్దిపేట ప్రజల పెద్ద కొడుకు హరీష్ అన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు..**



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట,మే 04:సిద్దిపేట పట్టణంలోని 37 వ వార్డులో నాటి ఉద్యమ సైన్యాధిపతి బీఆర్ఎస్ పార్టీ విజయాల సారథి తొమ్మిదిన్నరేండ్ల తెలంగాణ ప్రగతి రథసారథి అభివృద్ధికి అలుపెరుగని భగీరథుడు ఆపదలో ఆదుకునే ఆపద్భాందవుడు నవతరానికి రాజకీయ నాయకులకు నిదర్శనం ప్రజా సేవే లక్ష్యం.. ప్రగతి పథమే తన మార్గం.. జనమే తన హృదయం...జలమే తన తపన అంటువంటి..మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారి పుట్టినరోజు వేడుకలు అంబేద్కర్ నగర్లోని అభయాంజనేయ స్వామి దేవస్థానంలో హరీష్ అన్న నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, 37 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఘనంగా కేక్ కట్ చేశారు,





అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రెండు మరియు మూడవ అంతస్తులలో పండ్ల పంపిణీ కార్యక్రమాలు చేసి హరీష్ రావు గారి పైన వారి అభిమానాన్ని చాటుకున్నారు.. ఈ కార్యక్రమంలో 37వ వార్డ్ అధ్యక్షుడు జక్కుల రాజు సీనియర్ నాయకులు పోనమల్ల రాములు, బత్తుల శ్రీనివాస్, గ్యాదరి రాజ మల్లయ్య, బీహెచ్ఈఎల్ మల్లేశం, తండ భూమయ్య, జక్కుల వెంకట్, పేర్క మధు, సాకి గాంధీ, గుడికందుల నరేష్, బత్తుల ఆకాష్, గౌటిరాజు, కిస్ కిస్ మల్లేశం, తొంటోళ్ల పరశురాములు, ఏనుగుల ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం' కార్యక్రమం



మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా తేదీ ,03 ,జూన్ :జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన విత్తనాలను 'నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం' కార్యక్రమం కింద కోనరావుపేట మండలం 20 రెవెన్యూ గ్రామాలలో గ్రామానికి ముగ్గురు చొప్పున రైతులను ఎంపిక చేసి మంగళవారం వరి, పెసర ఫౌండేషన్ సీడ్ (పునాది విత్తనం) పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనాల పంపిణీ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నాణ్యమైన ఫౌండేషన్ సీడ్ విత్తనాలతో సాగుచేస్తే, అదే విత్తనాన్ని 2 నుంచి 3 సంవత్సరాల వరకు ఉపయోగించవచ్చని తెలిపారు. అలాగే రైతులు ఉత్పత్తి చేసిన విత్తనాన్ని ఇతర రైతులకు అందజేయాలన్నారు.

# భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**
**-జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ**
**-మనిషికి ఆధార్ ఉన్నట్లు ప్రతి భూమికి భూధార్ వ్యవస్థ ఏర్పాటు**
**-ఇల్లంతకుంట మండలంలో ముస్కానీపేట్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్-రిళి**





మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 04 జూన్:భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇల్లంతకుంట మండలం లో ముస్కానీపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించుకొని జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి భూముల క్రయ విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని, దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా 7 వేల లైసెన్సెడ్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. సాదా బైనమా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా నిర్వహించి స్థానికంగా విచారణ చేసి వారికి పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టి భూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు ఇల్లంతకుంట తహసిల్దార్ ఫారూఖ్ , సంబంధిత అధికారులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఎన్నికల హామీలేనా?



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలో తెలంగాణ ఉద్యమ అమరుల కుటుంబాలను విస్మరించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కోటి రూపాయల పురస్కారం అందుకొన్నవారు కూడ నోరు మెదక పోవడం, వారి నైతికతపై మాయనిమచ్చ.టియుజేఏసి ప్రతిపాదించిన ప్రజాస్వామికమైన డిమాండ్లను గుర్తించకపోవడం ద్వందనీతికి నిదర్శనం.ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి.ఘనంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 12 వ అవతరణ దినోత్సవ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ అమరుల త్యాగాలను, వారి కుటుంబాలను విస్మరించడాన్ని ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి మంగళవారం రోజు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఖండించారు. తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలన్నికూడ, ఎన్నికల హామీలేనా? అని రాష్ట్ర ప్రభత్వాన్ని నిలదీశారు. గత బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులపట్ల అనుసరించిన విధానాన్నే నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడ తమ ద్వందనీతిని అనుసరిస్తున్నది ఆరోపించారు. ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతున్న తెలంగాణ ఉద్యమకారులకు, వారి కుటుంబాలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వెనుక ఉన్న నిర్లక్ష్యాన్ని, అవకాశవాద రాజకీయాలను తీవ్రంగా ఎండగట్టారు. తెలంగాణ ఉద్యమకారులు మరోసారి మోసపోయారని గుర్తుచేశారు. గత పదిసంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తమ అనునయులకు పెద్ద పీట వేసినట్లుగానే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడ తమ అనునయులకు మాత్రమే నగదు పురస్కారాలు, సంక్షమ ఫలాలను అందజేస్తున్నదని మండిపడ్డారు. గత కొన్ని నెలలుగా తొలి, మలి దశలో అన్నిరకాలుగా నష్టాలను చవిచూసిన ఉద్యమ కారుల త్యాగాలకు న్యాయమైన, ప్రజాస్వామికమైన గుర్తింపును కోరుకుంటున్నారని అన్నారు. అందులో బాగంగానే మంత్రులకు, అధికారులకు ఎన్నో విజ్ఞప్తి పత్రాలు, నిరసన దీక్షలు లాంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ ద్రుష్టికి తీసుకెళ్ళారని అన్నారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల వారితో చర్చలు, సమిక్షలు జరిపి, ఉద్యమ కారుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ పెట్టిన ప్రతిపాదనలు గుర్తింకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ వైఫల్యాలను ఎత్తిచూపి, అప్పటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి తోపాటు, పార్టీ పెద్దలకు తమ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఉద్యమ కారుల పక్షాన నిలబడేటట్లు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కారణమైన టియుజేఏసి, తెలంగాణ ప్రజలు, ఉద్యమ కారుల ప్రయోజనాల కొరకు జూన్-2, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఉద్యమ కారుల సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారని గుర్తుచేశారు. వారి ఆశలను అడిఆశలు చేశారని అన్నారు. ఇది తెలంగాణ ఉద్యమకారులేనే గాక, అమరులను, వారి త్యాగాలను అవమానించడమేనని స్పష్టం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికి కాదు, కొందరకే అన్నట్లుగా పాలకులు వ్యవహారించడం దోపిడీ, అసమానతలను పెంచి పోషించడమే నని గుర్తుచేశారు. ఇలాంటి క్రమంలో కవులు, కళాకారుల పేరున ప్రకటించిన కోటి రూపాయల నగదు పురస్కారాలు అందుకున్న వారైన, కనీసం తెలంగాణ ఉద్యమకారుల పక్షాన సంక్షేమ బోర్డుకు డిమాండ్ చేయకపోవడం వారి నైతికతకు మాయనిమచ్చ అని గుర్తుచేశారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలస్తుందో? నిలవదో కానీ ముందుగా ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల గత ప్రభుత్వాన్ని గద్దె దింపినట్లుగానే, రాబోయే రోజుల్లో అలాంటి చేదు అనుభవాలను తెలంగాణ ఉద్యమకారులు, వారి కుటుంబాల నుండి చవిచూడవలసి ఉంటుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని షేక్ షావలి హెచ్చరించారు. అదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు అనుకూలంగా ప్రకటన రాబోతుందని, టియుజేఏసి నిర్వహిస్తున్న కార్యక్రమాలపై శోషల్ మీడియాలో బురదజల్లే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ ఉద్యమ ఫోరం ఇప్పటికైన తమకున్న భ్రమలను వదులుకొని, టియుజేఏసితో కలిసి సంఘటితంగా తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల అమలుకు ఐక్యంగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు.

# మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మంజిల్లా :పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ బక్రీద్ పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో కులమతాలకు అతితంగా పరస్పరం ంతాలను గౌరవించుకుంటూ..ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని అడిషనల్ డీసీపీ లాఆర్డర్ ప్రసాదరావు సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలోన సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో పీస్ కమిటీ సభ్యులతో మంగళవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన జిల్లాలో ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని అందరూ గౌరవిస్తూ.. సంప్రదాయలనుపాటించాలని అన్నారు. త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశారని, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘనటలు, అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు. ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక కార్యక్రమాల సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పశువుల అక్రమ రవాణా నివారించడానికి 7 ప్రత్యేక చెక్ పోస్టులు మరియు హోల్డింగ్ పాయింట్స్ లు ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు. పాడి ఆవులను, లేగా



దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రోడ్ల మీద ట్రాఫిక్ జామ్ లు ఏర్పడకుండా, ఇతర సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసులు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహరం అందజేస్తామని అన్నారు.సమావేశంలో ఏసీపీ రమణమూర్తి, సిఐలు కరుణకర్, బాలకృష్ణ, మోహన్ బాబు, భానుప్రకాశ్ పాల్గొన్నారు.

# భూ భారతి రెవిన్యూ సదస్సులకు హాజరైన వజ్రేష్ యాదవ్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ జిల్లా ఘాట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో ఆఫీస్ మరియు ఎదులబాద్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన భూ భారతి రెవిన్యూ సదస్సులకు ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి గార్లతో కలిసి హాజరైనారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ భూపరమైన సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం చేస్తాం,భూమి అంటే ఆత్మగౌరవం ఆభూమి సమస్యల్లో ఉంటే పంచాయతీల్లో ఉంటే ఇబ్బందులు ఉంటాయి. గ్రామాల్లో ప్రధాన సమస్య ధరణి లో మా పేరు తప్పుగా పడింది ఆ సమస్య పరిష్కారం చేయాలని మాకు వినతులు వస్తుండేవి.రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు గా ఉన్నప్పుడు ధరణి స్థానంలో భూ భారతి తీసుకొస్తామని హామీ ఇచ్చాం.ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి తెచ్చారు.మనకి ఆదార్ కార్డు ఉంది,ఇప్పుడు భూ యజమానికి భూధార్ కార్డు వస్తుంది.భూనక్ష భూహక్కులు మీకు కల్పిస్తున్నాం.భూమిపై అందరికీ అవగాహన కలగాలి..భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తున్నాం. రెవెన్యూ పరమైన సమస్యలు రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకోవచ్చి పరిష్కారం చేసుకొని రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా పేరు తెచ్చుకుందాం అని ప్రజలకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్,మాజీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మహెూన్నత ఆశయంతో ఇందిరా డెయిరీ ఏర్పాటు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రతి ఒక్కరికి రెండు గేదెలు సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన పనిలేదులి ఇందిరా డెయిరీ ఏర్పాటు పై అధికారులతో సమీక్ష చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంమధిర నియోజకవర్గంలో గొప్ప ఆశయంతో చేపట్టిన కార్యక్రమం ఇందిరా డెయిరీ అని, అధికారులు మనస్ఫూర్తిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఇందిరా డెయిరీ పథకంలో ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. కాంట్రిబ్యూషన్ కు సంబంధించి సభ్యులకు అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరా డెయిరీ సభ్యులకు భూమి



ఉండాలన్న నిబంధన ఏదీ లేదని, అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న ఐదు నెలల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనులు వేగవంతం చేసేందుకు గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ముజమ్మల్ ఖాన్ ను ఆదేశించారు. గేదెల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాల సమీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టి వారికి ఉపాధితో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పథకం పకడ్బందీగా చేపట్టి పటిష్ట కార్యాచరణ తో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ సమీక్షలో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిటిడబ్ల్యూఓ విజయలక్ష్మి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, డివిహెచ్ఓ శ్రీనివాస రావు, డీఏఓ పుల్లయ్య, డిబిసిడిఓ జ్యోతి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జన్మదిన వేడుకలు



ప్రజాప్రతినిధి/జహీరాబాద్ :ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరవ మాజీ మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారి జన్మదిన వేడుకలు మంత్రివర్యులు, సిద్ధిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే మాణిక్ రావు గారు, కేక్ కట్ చేసి గులాబీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీ కొన్నింటి మాణిక్ రావు గారు మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారి వెన్నంటి నడిచిన నిజమైన, నికార్సైన గులాబీ సైనికుడు హరీష్ గారని అన్నారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గారికి వెన్నుదన్నుగా నిలుస్తున్న గొప్ప నాయకుడు హరీష్ రావు గారని కొనియాడారు. భారత రాష్ట్ర సమితి పార్టీ పార్టీ వెన్నెముక, కష్టకాలంలో నిలుస్తూ.. ప్రజల తరపున పోరాడుతున్న యోధుడు హరీష్ రావుగారని అన్నారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం, 10 ఏండ్ల ప్రభుత్వ పాలనలో నీటి పారుదల, ఆర్థిక మంత్రిగా వారు రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారు. చరిత్రలో నిలిచిపోయే కాళేశ్వర ప్రాజెక్టు సాకారంలో కేసీఆర్ గారితో పాటు హరీష్ గారు శ్రమ, కృషి మరువలేనిదని అన్నారు. హరీష్ రావు గారు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో , సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు, ముఖ్యమంత్రిగా తిరిగి కేసీఆర్ గారిని చేయడంలో హరీష్ రావు గారి నాయకత్వాన్ని తెలంగాణ కోరుకుంటోందని అన్నారు. కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప ,మాజి మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు